రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-అనకాపల్లి: అమృత్ భారత్ రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులలో బాగంగా గురువారం కలెక్టర్ విజయ క్రిష్ణన్ అనకాపల్లి రైల్వేస్టేషన్ లో జరుగుతున్న సుందరీకరణ పనులు , ప్రయాణికుల సౌకర్యార్థం ఎస్కలేటర్, ఫ్లాట్ ఫామ్, ప్రయాణికులు విశ్రాంతి భవనాల పనులను రైల్వే స్టేషన్ అధికారులతో కలిసి పనుల పురోగతిని పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్ ఈ పనులు ఎప్పటికి పూర్తి అవుతాయో వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరత గతిన పనులు పూర్తి చేసి ప్రయాణికులు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అదనపు డివిజనల్ ఇంజనీర్, పర్యవేక్షణ ఇంజనీర్ చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వారి రక్తదాన శిబిరం

విశాలాంధ్ర -యలమంచిలి: ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధి లో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో శ్రీనివాస్ బుజ్జి,శ్యామల, వారి సహకారంతో 21వ తేదీ ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి స్వచ్ఛంద రక్తదాన శిబిరం కొత్తపేట కోర్టు రోడ్డు ప్రక్క బుజ్జి విజిటేబుల్ షాపు వద్ద ఏర్పాటు చేయడమైనది, కావున 18 సంవత్సరాలు పైబడిన యువకులు స్వచ్ఛందంగా ముందుకు వస్తారని కోరుకుంటున్నాం. రక్తదానం చేసిన యువకులకు హెల్మెట్లు మరియు మొక్కలు బహుమతిగా ఇవ్వబడునని శ్రీనివాస్ బుజ్జి, శ్యామల, తెలియజేశారు. యువకుల స్వచ్ఛందంగా రక్తదానం చేయడం వలన అత్యవసర పరిస్థితుల్లో కొన్ని కుటుంబాలను ఆదుకున్న వాళ్ళు అవుతారని అందువలన యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయవలసిందిగా కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మరియు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మంచి మనసుతో ముందుకు రావాలని అనుకొనే దాతలు ఈ ఫోన్ 9912042412 నెంబర్ కి సంప్రదించవలసిందిగా శ్రీనివాస్ బుజ్జి తెలిపారు.

దస్తావేజు లేఖరుల పెన్ డౌన్

విశాలాంధ్ర-నక్కపల్లి: రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన కొన్ని విధానాల వలన అనగా ఆధార్ ఓటిపి స్థానిక సంస్థల డేటా బేస్ ఆధారంగా ఇంటి ఆస్తుల రిజిస్ట్రేషన్లు మరియు రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన కార్డు ప్రైమ్ సాఫ్ట్వేర్ లోని సాంకేతిక లోపాల వలన దస్తావేజు తయారీ అనేదిజటిలమవుతూ తీవ్ర జాప్యానికి గురవుతున్నందున అటు ప్రజలు, ఇటు దస్తావేజు లేఖరులు చాలా విలువైన సమయాన్ని వృథాచేసుకోవాల్సిన పరిస్థితులు ఎదురవు తున్నందున, సదరు విధానాలలో మార్పు అవసరమని ప్రభుత్వానికి నివేదిస్తూ క్రింది తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజు లేఖర్లు పెన్ డౌన్ చేసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నక్కపల్లి సబ్ డి సీనియర్ దస్తావేజు లేఖరి దాతారం మురళి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల సెప్టెంబర్ 19 (శుక్రవారం) 20 (శనివారం) రెండు రోజులు దస్తావేజులు మరియు రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఏలాంటి సేవలు అందించబడవు.ప్రజలు సహకరించ వలసిందిగా కోరారు

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-సబ్బవరం: మండలం లోని సబ్బవరం-01 సెక్షన్ పరిధిలోని 33/11%ఖు% సబ్బవరం సబ్ స్టేషన్ మెయింటెన్స్ పని జరుగుతుంది. ఈనెల 19వ తేదీ న శుక్రవారం ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు విద్యుత్తు అంతరాయం కలుగుతుందని కసింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ఫీడర్ పరిధిలోని సబ్బవరం, ఇరువాడ, పైడివాడ, గొల్లపాలెం, అమృతపురం, తవ్వవానిపాలెం , బాటజంగలపాలెం, నారపాడు, నల్లరేగులపాలెం పంచాయతీల పరిధి లోని గ్రామాల వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కావున ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా కోరారు.

పాఠశాలకు శుద్ధి జల యంత్రాలను బహుకరించిన. సాహిత్య పూదోట

విశాలాంధ్ర-నర్సీపట్నం రూరల్ : మారుమూల గ్రామాల్లో చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుద్ధి జలాలు అందించాలని లక్ష్యంతో సాహిత్య పూదోట నీటి శుద్ధి యంత్రాలను బహూకరించారు. అమెరికాలో 12 గ్రేడ్ చదువుతున్న సాహిత్య పూదోటఒకపక్క చదువులో రాణిస్తూ మరోపక్క సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్నారు. అమెరికాలో చేస్తున్న పలు సేవా కార్యక్రమాలకు అమెరికా ప్రెసిడెంట్ ద్వారా గోల్డ్ , సిల్వర్ మెడల్ అందుకున్నారు. తమ స్వగ్రామమైన గొలుగొండ మండలం కరక గ్రామంతో పాటు మారుమూల ప్రాంతమైన జమ్మవరం , కశిమి గ్రామాల్లోని విద్యార్థులకు , ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలని లక్ష్యంతో సుమారు ఆరు లక్ష రూపాయలతో పాఠశాలల్లో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్ ను కే.వసుంధర ఆధ్వర్యంలో ఎంపీడీవో డి.బాబురావు , మండల విద్యాశాఖ అధికారులు సత్యనారాయణ , కృష్ణ ప్రసాద్ , ఎల్లవరం సర్పంచి రాంబాబు , కశిమి సర్పంచి దేవి స్వరూప మణి , డాక్టర్ అజయ్ చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వలగల పెద్దదేవుడు, టిడిపి నాయకులు గార్లపాటి బాబురావు , బుచ్చయ్య, శ్రీనివాసులు, మహేష్, అర్జున, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పంట హామీ పై రైతులకు రుణాలు మంజూరు చేయాలి. ....

ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అప్పలరాజు

విశాలాంధ్ర-చోడవరం : పంట హామీపై రైతులకు కౌలుదారులకు రుణాలు మంజూరు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మీడియాతో సమావేశమైన కార్మిక, కర్షక నాయకుడు రెడ్డిపల్లి మాట్లాడుతూ ఆర్.బి.ఐ నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్రస్థాయి బ్యాంకర్స్ కమిటీ రూపొందించిన "స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ "ను రద్దు చేయాలని, 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా" నిబంధనల ప్రకారం రైతాంగానికి, కౌలుదారులకు పంట రుణాలు ఇవ్వటానికి ఆటంకంగా ఉన్న" స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్" ను రద్దు చేయాలని, పంట హామీపై రైతులకు రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్స్ కమిటీ రైతులకు పంట రుణాలు ఇవ్వాలంటే ఎటువంటి బకాయిలు ఉండకూడదనే నిబంధనలతో'" "స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్" ను తయారుచేసి బ్యాంకులకు పంపించడంతో రైతులకు పంట రుణాలు అందడం లేదన్నారు. ఒకవైపు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం రూ.2 లక్షల వరకు ఎటువంటి హామీ లేకుండానే పంట రుణాలు తీసుకోవచ్చని ఆదేశాలు జారీ చేస్తే ఆ ఆదేశాలను రాష్ట్ర స్థాయి బ్యాంకర్స్ కమిటీ తుంగలో తొక్కిందన్నారు. రైతులు పంట రుణాల కోసం బ్యాంకులకు వెళితే మెట్లు కూడా ఎక్కనివ్వకుండా గెంటి వేయడం వంటి దుర్మార్గ చర్యలకు బ్యాంకర్లు తలపడుతున్నారని తెలిపారు. రైతులందరికీ రుణాలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం మొసలి కన్నీరు కార్చడం ఎవరిని మభ్యపెట్టడానికి అని ప్రశ్నించారు. భూ యజమానులు తీసుకున్న రుణానికి రైతులను బలి చేయడం సరికాదన్నారు. భూ యజమానులు తీసుకున్న రుణాలతో సంబంధం లేకుండానే " స్కేల్ ఆఫ్ ఫైనాన్స్" ప్రకారం పంట హామీపై రుణాలు అందించాలని కోరారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లేకపోవడం చేత యూరియా బస్తాలు కూడా ఇవ్వటం లేదని, వారు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో రైతులు / కౌలుదారులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించాలని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు "సమగ్రమైన నూతన చట్టం" తీసుకు తీసుకొచ్చి రైతులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కొత్త స్టిల్ ప్లాంట్ వద్దు - విశాఖ స్టీల్‌ప్లాంట్ ని కాపాడండి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు

విశాలాంధ్ర-పాయకరావుపేట: అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలంలో కొత్తగా ఏర్పాటు చేయబోయే ఆర్సిలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ కు సిపిఐ పార్టీ వ్యతిరేకిస్తుందని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు తెలిపారు. పాయకరావుపేటలో సిపిఐ మండల సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దొరబాబు మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణత్యాగం చేసిన విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేటు పరం కాకుండా ప్రభుత్వాలు చూడటం లేదు గాని, కొత్తగా నక్కపల్లి మండలంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రైవేట్ స్టిల్ ప్లాంట్ ఏర్పాటుకు కాలుష్య నియంత్రణ మండలి ఈనెల 27న ప్రజాభిప్రాయ సేకరణ నిర్వ హించనున్నట్లు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు భూములు సేకరిస్తున్న ప్రభుత్వం రైతులకు నష్ట పరిహారం ఇవ్వలేదన్నారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు మాత్రం అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు జరిగితే మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడతారని, భూగర్భ, సముద్ర జలాలు కలుషితం అవుతాయని తెలిపారు. మత్స్య కారులకు మత్స్య సంపద పూర్తిగా కనుమరుగై పోతుందని, ప్రజలు రోగాల బారిన పడతారని అన్నారు. దీనికి తోడు స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే ప్రజల మనుగడే ప్రశ్నార్థకం అవుతుందని వాపోయారు. వ్యవసాయ రంగం, స్థానిక ప్రజల అభివృద్ధి, వారి ఉపాధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న విశాఖ స్టిల్‌ప్లాంట్ కు, సొంత గనులు అడగటం మానేసిన ప్రభుత్వం, కొత్తగా ఏర్పాటు చేయబోయే స్టీల్ ప్లాంట్ కు మాత్రం గనులు కేటాయించాలని అడగటం హాస్యాస్పదంగా ఉందని రాజాన దొరబాబు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ, మండల కార్యదర్శి వెలుగుల అర్జునరావు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బందుల సుబ్బలక్ష్మి, రౌతు రామచంద్ర, ఎలిపే రాజాబాబు, సత్యవతి, చొక్కా వీరబ్బాయి, వెలుగుల జోగిరాజు, తదితరులు పాల్గొన్నారు.

చేసిన పనులకు బిల్లులేవి ? - మండల పరిషత్ సమావేశంలో సభ్యుల ఆవేదన

విశాలాంధ్ర-పాయకరావుపేట : పాయకరావుపేట మండలంలో పలు అభివృద్ధి పనులు చేసిన సర్పంచులు, ఎంపీటీసీలు, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండల పరిషత్ సమావేశంలో సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఇసరపు పార్వతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో శ్రీరాంపురం, వెంకటనగరం సర్పంచులు గారా కృష్ణ ప్రసాద్, వంకా వెంకటరమణ, మాసాహెబ్ పేట ఎంపిటిసి కొంతం నరేష్ (దివాణం) మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాలలో ఎంపీటీసీలు, సర్పంచులు, కాంట్రాక్టర్లు రోడ్లు, నిర్మించారని తెలిపారు. రైతులు గోకులం షెడ్లు నిర్మించారని తెలిపారు. అప్పులు చేసి రోడ్డు, గోకులం షెడ్ల పనులు పూర్తి చేస్తే బిల్లులు చెల్లించేందుకు అధికారులు నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో అప్పులు చేసి పనులు చేశామని వాపోయారు. ప్రతి సమావేశంలో సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావడమే కానీ, వాటిని పరిష్కరించేందుకు అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. గ్రామాలలో కొత్తగా ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించిన వాటిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. పెంటకోట గ్రామంలో ఆర్ బి కే, వెల్నెస్ సెంటర్, పంచాయతీ కార్యాలయం నిర్మాణాలు పూర్తయిన వాటిని స్వాధీనం చేసుకునేందుకు అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని శ్రీరాంపురం పిఎసిఎస్ అధ్యక్షులు చిక్కాల శ్రీనివాసరావు ప్రశ్నించారు. నిధులు మంజూరు కాక బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరిగిందని పంచాయతీరాజ్ ఏఈ కచేరి తెలిపారు. సమావేశం జరగడానికి ముందు 26 మంది అధికారులకు గాను 6గురు మాత్రమే హాజరు కావడంతో సభ్యులంతా సమావేశాన్ని బహిష్కరించి బయటికి వెళ్లిపోయారు. ఆయా శాఖాధికారులు సమావేశానికి వచ్చిన తర్వాత సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పల్లెల మణికంత స్వామి, ఎంపీడీవో పి. విజయలక్ష్మి, తహసిల్దార్ మహేశ్వరరావు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

పది ఫలితాలలో శతశాతం సాధించాలి

ఆర్.జే.డి.బి.విజయభాస్కర్

విశాలాంధ్ర-నక్కపల్లి: మార్చిలో నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలలో ప్రతి పాఠశాల నుండి శాతశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆర్జేడి .బి . విజయ భాస్కర్ పేర్కొన్నారు .గురువారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో ఆయన సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా ఆర్జేడి విజయ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి వ్రాతపూర్వకమైన అంశాలను ప్రతిరోజు రాయించాలని కేవలం ప్రతిభ కలిగిన విద్యార్థులనే కాకుండా వెనుకబడిన విద్యార్థులపై ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులకు పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించి స్నేహపూర్వకమైన వాతావరణంలో వారికి బోధించి ఉన్నతంగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రాథమిక స్థాయి నుండే పిల్లలకు చదవడం వ్రాయడంపై దృష్టి సారించాలన్నారు.. వ్రాత అంశాలలో దోషాలను ప్రతి ఉపాధ్యాయుడు సరిచేయాలని, ప్రశంసాత్మకమైన బోధన చేయాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ఓర్పు కలిగి ఉండాలని వారిని ఉన్నతంగా తీర్చిదిద్దే క్రమంలో ఉపాధ్యాయుడే ప్రధాన పాత్ర పోషిస్తాడని ఆయన అన్నారు. కేవలం పదవ తరగతి కే పరిమితం కాకుండా అన్ని తరగతులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక బోధన చేయాలని ప్రతి ఉపాధ్యాయుడు తాను బోధిస్తున్న అంశాలను ఇంటికి వెళ్లి ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేస్తే మంచి ఫలితాలు సాధిస్తామని ఆయన పేర్కొన్నారు ..ప్రతీ విద్యార్థి పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని ప్రధానోపాధ్యాయులు, మండలవిద్యాశాఖాధికారులు ప్రతీపాఠశాలను సందర్శించి మోనిటరింగ్ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి అప్పారావు నాయుడు, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పెన్నాడ అప్పారావు , సిబ్బంది వై వెంకటేశ్వరరావు మండల విద్యాశాఖ అధికారులు కే నరేష్ మరియు రుత్తల నాగన్న దొర, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు, ఎస్ జయశ్రీ, శ్రీలక్ష్మి, వరలక్ష్మి, షేక్ బషీర్, వి విజయ, నాగమణి లతోపాటు ఉపాధ్యాయులు ఎన్ వి ఎస్ ఆచార్యులు టి.వి రమణ, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్యాస్ సబ్సిడీ నగదు జామకాని వారు బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ చెయ్యాలి

జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: గ్యాస్ సబ్సిడీ నగదు బ్యాంకు ఖాతాలో జమకాని లబ్ధిదారులు నేరుగా బ్యాంకు వద్దకు వెళ్లి బ్యాంకు ఖతాకు ఆధార్ లింక్ చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి లబ్ధిదారులకు సూచించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దీపం -2 పథకం లొ బాగంగా 2 వ విడత గ్యాస్ సిలిండర్ల పంపిణి , బ్యాంకు ఖాతా కు సబ్సిడీ నగదు జమ పై జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులు , గ్యాస్ ఏజెన్సీ డీలర్ల తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ఉన్న 24 ఎల్ పి జి గ్యాస్ ఏజెన్సీ డీలర్ల కు దీపం -2 పథకం లొ బాగంగా 2 వ విడత గ్యాస్ సిలిండర్ల పంపిణి లొ 805 మందికి సబ్సిడీ నగదు బ్యాంకు ఖాతాలో జమ కనందున వాటికీ గల కారణాలు లబ్ధిదారులు తెలియజేయాలన్నారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింక్ కనందున గ్యాస్ సబ్సిడీ నగదు బ్యాంకు ఖాతాలో జమకాని లబ్ధిదారులు నేరుగా బ్యాంకు వద్దకు వెళ్లి బ్యాంకు ఖతాకు ఆధార్ లింక్ చేసుకోవాలని అందుకు ఎల్ పి జి గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, అధికారులు ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు.అదే విదంగా లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాకు ఆధార్ ఎన్ పి సి ఐ లింక్ అయిన తర్వాత మాత్రమే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాకు గ్యాస్ సబ్సిడీ నగదు జమ చెయ్యడం జరుగుతుంది జాయింట్ కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కె వి ఎల్ ఎన్ మూర్తి, పౌరసరఫరాల ఉప తహసీల్దార్లు, ఎల్ పి జి గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ స్థలంలో అక్రమంగా ఎగ్జిబిషన్ ఏర్పాట్లు

సిపిఐ అభ్యంతరం

విశాలాంధ్ర-అనకాపల్లి: అనకాపల్లి: పట్టణంలో జీవీఎంసీ కి చెందిన పోలీస్ స్టేషన్ పక్కన గల సర్వే నంబర్ 813 " రాణా" స్థలంలో ఎటు వంటి అనుమతులు తీసుకో కుండా ఎగ్జిబిషను ఏర్పాటు చేయడం పట్ల సిపిఐ నేత వై ఎన్ భద్రం అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రికార్డులలో 813 సర్వే నెంబర్ గల పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్నజీవీఎంసీ చెందిన భూమిని ఆక్రమణ చేసి ఎటువంటి అనుమతులు పొందకుండా కొంతమంది నిర్మాణాలు చేపడుతుండగా గతంలో సిపిఐ పార్టీ అప్పటిజీవీఎంసీ కమిషనర్ శ్రీమతి కనకమహాలక్ష్మి దృష్టికి తీసుకురాగా ఆ స్థలం జీవీఎంసీ కి చెందిందని దాన్ని ఆక్రమించినా, ఎటువంటి నిర్మాణాలు చేపట్టినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బోర్డును ఏర్పాటు చేశారు. అప్పటినుండి ఇంతవరకు ఆ స్థలంలో ఎటువంటి నిర్మాణాలు జరగలేదు. కానీ స్థలంలో అకస్మాత్తుగా ఎగ్జిబిషన్ ఏర్పాట్లు జరుగుతుంది. అంతేకాకుండా ఆ స్థల వివాదం కోర్టులో ఉండగా జీవీఎంసీ స్థలంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం కోర్టు ధిక్కరణ నేరం కిందే కే వస్తుంది. జీవీఎంసీ స్థలంలో సుమారు 20 రోజులుగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నా, జీవీఎంసీ కమిషనర్ గాని, టౌన్ ప్లానింగ్ అధికారులు కానీ ప్రభుత్వ అధికారులు గానీ కన్నెత్తి చూడకపోవడం, అక్రమాలను ఆపకపోవడం పట్ల అనేక అనుమానాలకు తావిస్తుంది. ప్రభుత్వ స్థలాలను కాపాడవలసిన అధికారులు నిమ్మక నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని , కోర్టు వివాదంలో ఉన్న, 813 సర్వే నెంబర్లు రాణా స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఏర్పాటు చేస్తున్న ఎగ్జిబిషన్ ఏర్పాటు పనులను నిలుపుదల చేయాలని జీవీఎంసీ అధికారులను భద్రం డిమాండ్ చేశారు.లేకుంటే ప్రజల తరపున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

స్మార్ట్ రేషన్ కార్డుతో బహుళ ప్రయోజనాలు

విశాలాంధ్ర-కోటవురట్ల: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులతో బహుళ ప్రయోజనాలు పొందవచ్చునని తహసిల్దార్ తిరుమలబాబు అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలందరికీ బహుళ ప్రయోజనాలు కలగలించాలని ఉద్దేశంతో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేపడుతున్నామని ఆయన అన్నారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డ్ ద్వారా రాష్ట్రంలో ఎక్కడ నుండి అయినా రేషన్ తీసుకునే సౌలభ్యం కలుగుతుందన్నారు. మండలానికి 17853 స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరయ్యాయని తహసిల్దార్ తెలిపారు. మండల తెదేపా అధ్యక్షులు పెట్ల లింగన్న నాయుడు, జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు, మండల తెదేపా మాజీ అధ్యక్షులు జానకి శ్రీనివాస రావు, పిఎసిఎస్ అధ్యక్షులు జనార్ధన్ చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ప్రతి గ్రామంలోని ఆయా గ్రామాల సచివాలయాల వద్ద సచివాలయం సిబ్బంది, వీఆర్వో, రేషన్ డీలర్, ప్రజా ప్రతినిధులు, నాయకుల సమక్షంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో కూర్మారావు, డిప్యూటీ తహసిల్దార్ రమేష్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

పంటకాలువపనులు ప్రారంభానికి భూమిపూజ

విశాలాంధ్ర-కె.కోటపాడు : మండలంలోని గుల్లేపల్లి గ్రామంలో జంగమయ్య చెరువుకు సంబంధించిన పంటకాలువలో పూడికను తీసే పనుల ప్రారంభంనకు సాగునీటి సంఘం చైర్మన్ తంగేటి శ్రీను గురువారం భూమి పూజ చేశారు.ఈ పూజా కార్యక్రమంలో సాగు నీటి సంఘం వైస్-చైర్మన్ డొంక వెంకటరమణ, డైరెక్టర్లు మలిరెడ్డి పైడంనాయుడు, బండారు తాతదొర, మలిరెడ్డి ఈశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు కశిరెడ్డి దేముడుబాబు, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాళ్లపల్లి దేముడుబాబు, బూత్ ఇన్చార్జి కొడుకు గంగరాజు, నాయకులు రాళ్లపల్లి శ్రీరామ్మూర్తి, బండారు ప్రసాద్, రాళ్లపల్లి చినమూర్తి,తదితర్లు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



విశాలాంధ్ర -మునగపాక: మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్,ఆరోగ్య ఉప కేంద్రంలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరం గురువారం నిర్వహించారు.మునగపాక పీహెచ్సీ వైద్యాధికారి డా.ఎస్. విమలగిరి, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ ఎం.నాగలక్ష్మి పాల్గొని మహిళలకు రక్తపోటు, మధు మేహం, నోరు, బ్రెస్ట్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ పరీక్షలు చేశారు. కార్యక్రమం లో కూటమి నాయకులు మళ్ళ వరహా నరసింగరావు,మొల్లి వెంకునా యుదు, మళ్ల శేషు,ఆడారి బాలాజీ,మళ్ల మల్లయ్య నాయుడు, పాల్గొన్నారు.

డాక్యుమెంట్లు పోయినవి

నేను అనగా **అల్లూరి వెంకటరామరాజు** S/o వెంకటరామరాజు అను నావి క్రయ దస్తావేజు నంబర్ **7534/2004** గల డాక్యుమెంట్లు కేశవరం డెక్కన్ కంపెనీ నుంచి నక్కపల్లి సబ్ రిజిస్టర్ ఆఫీస్కు బండిపై వస్తుండగా తేది.**12.9.25**న మార్గమధ్య లో పడిపోయినవి ఎవరికైనా దొరికినచో దయవుంచి ఈ కింది ఫోన్ నెంబర్ కు తెలియజేయవలసిందిగా కోరుచున్నాను. ఫోన్ నెంబర్ **80083 16767.**

రేషన్ దుకాణాల ద్వారా మిల్లెట్స్ పంపిణీకి ప్రభుత్వం కసరత్తు

రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్

విశాలాంధ్ర-పాయకరావుపేట : ప్రజల ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు రేషన్ దుకాణాల ద్వారా మిల్లెట్స్ పంపిణీకి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ తెలిపారు. మండలంలో క్యూఆర్ కోడ్ ఆధారిత కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బోడపాటి శివదత్ మాట్లాడుతూ స్మార్ట్ కార్డుల్లో ప్రభుత్వ గుర్తు మాత్రమే ఉందని, గత ప్రభుత్వం లాగా వ్యక్తుల ఖాతాలో వేసుకునే ఆచారానికి కూటమి ప్రభుత్వం స్వస్తి పలికిందన్నారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు దగ్గర నుంచి లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేసే వరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేస్తున్న కృషి అమోఘం అన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగానే విశాఖపట్నం, కాకినాడ పోర్టుల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని సీజ్ చేశారని తెలిపారు. రాబోయే రోజుల్లో సూపర్ మార్కెట్ లాగా రేషన్ షాపులు తీర్చిదిద్దుతాయని, తద్వారా ప్రజలకు తక్కువ ధరకే నిత్యావసర వస్తువులు అందుబాటులోకి వస్తాయని బోడపాటి శివదత్ తెలిపారు. పాయకరావుపేట పట్టణంలో 50 రేషన్ షాపులకు సంబంధించి 26,044 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తహసిల్దార్ మహేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చించలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, టిడిపి మాజీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, పెదిరెడ్డి శ్రీను, పిఎసిఎస్ చైర్మన్లు దేవవరపు రాజుబాబు, చిక్కాల శ్రీనివాసరావు, మల్లపురెడ్డి రమాకుమారి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బొంది కాశీ విశ్వనాథ్, వంకా వెంకటరమణ, గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, రవిరాజు, పల్లా విలియం కేరి, దేవవరపు ఆనందకుమార్, ధనిశెట్టి సత్య మహేష్, ఎగదాసు నానాజీ, ఆచంట దొర, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

పూడిమడకలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-అచ్యుతాపురం : అవినీతి , అక్రమాలు లేని రేషన్ పంపిణీ వ్యవస్థను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కూటమి నాయకులు అన్నారు . గురువారం మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడకలో జనసేన వర్కింగ్ ప్రెసిడెంట్ మేరుగు ప్రవీణ్ కుమార్ , టిఎన్ టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నమల్ల కొండబాబు చేతులమీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వాసుపల్లి అప్పారావు , సూరాడ ధనరాజు , మేరుగు దాసు , మేరుగు చిన్న , ధోని చంటి , సూరాడ మహేష్ తదితరులు పాల్గొన్నారు .

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండల కేంద్రం ఎస్ .రాయవరంలో మండల స్థాయి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. తహసిల్దార్ జె.రమేష్ బాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. .ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్మార్ట్ రేషన్ కార్డులు విధానాన్ని తీసుకొని రావడం జరిగింది అని కూటమి నాయకులు తెలిపారు. అనంతరము పలువురు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కే వెంకటలక్ష్మి వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు ,ఎంపిడిఓ మీనా కుమారి ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ, తుమ్మపాల నాగేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు ఎస్ .వెంకట రాజు ,పల్లెల బుజ్జి ,జనసేన మండల అధ్యక్షుడు పప్పల శివ ,బిజెపి మండల అధ్యక్షుడు జోగి నాయుడు, సి ఎస్ డి టి గణపతి తదితరులు పాల్గొన్నారు .

విశాలాంధ్ర అనకాపల్లి
పేజి 2
శుక్రవారం 19, సెప్టెంబర్ 2025

ఘనంగా జనసేన సీనియర్ నాయకులు దొరబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-నర్సీపట్నం: నర్సీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు, వివేకానంద విద్యాసంస్థల కరస్పాండెంట్ అప్పన ఎస్ ఎస్ ఏ జి దొరబాబు జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు నర్సీపట్నం రూరల్ ధర్మసాగరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిద్ర కిరణ్, సమిరెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగింది. అదే సమయంలో నర్సీపట్నం టౌన్‌లో 70 మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం సూరకాసుల గోపి సమక్షంలో నిర్వహించారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ అభిమానులు కార్యకర్తల సమక్షంలో దొరబాబు కట్ చేశారు. ఈ కార్యక్రమాలలో జనసేన నాయకులు అద్దెపల్లి గణేష్, మారిశెట్టి రాజా, లంక సతీష్, లంక సత్యనారాయణ, గొంప కృష్ణ, నిద్ర కిరణ్, సమిరెడ్డి కిరణ్, కర్రీ సంతోష్, మోపడ చిరంజీవి, బైన మురళి, చొప్ప నానీజీ, సహదేవుడు, పోతుల గణేష్, పాత్రుడు, చిరంజీవి, తాతబాబు, ఈశ్వర్, పోతారాజు తదితరులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు, మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, సమాజానికి ఉపయోగపడేలా పుట్టినరోజు వేడుకలను నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

22వ తేదీ నుండి దుర్గాలమ్మ గుడిలో దేవి నవరాత్రులు ప్రారంభం

విశాలాంధ్ర-సబ్బవరం: మండల కేంద్రంలోని సబ్బవరం గ్రామంలో వెలసివున్న శ్రీ దుర్గాలమ్మ తల్లి అమ్మవారి గుడిలో ప్రతి సంవత్సరం వలే ఈ సంవత్సరం కూడా 22వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకు దేవీ నవరాత్రులు జరపబడనని ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈనెల 22 వ తేది సోమవారం 8: 40 నిమిషాలకు దేవీ నవరాత్రులు ప్రారంభోత్సవం జరుగునని తెలిపారు. 29 న సోమవారం సరస్వతీ పూజ, అక్షరాభ్యాసములు జరుపబడును,30వ తేదీ మంగళవారం దుర్గాష్టమి, అక్టోబర్ 1న బుధవారం మహర్నవమి, 2 న గురువారం విజయదశమి నవరాత్రులలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం అమ్మవారికి సహస్ర కుంకుమార్చనలు,వంచ హారతులు జరిపించబడును, భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు కోరారు

రూ. 13.21 లక్షలకు కళ్యాణ మండపం వేలంపాట ఖరారు

విశాలాంధ్ర-పాయకరావుపేట : స్థానిక రాధా, రుక్మిణి సమేత పాండురంగ స్వామి దేవస్థానం కు సంబంధించిన కళ్యాణ మండపం రెండు సంవత్సరాల లీజుకు నిర్వహించిన వేలంపాట ఎన్నడు లేనివిధంగా ఎక్కువ మొత్తానికి పాటదారులు పాడుకున్నారు. రెండేళ్ల క్రితం జరిగిన వేలంపాటలో 5,96,500 రూపాయలకు వేలంపాట ఖరారు కాగా, గురువారం జరిగిన వేలంపాట రెండు రెట్లు దాటి రూ. 12.31 లక్షలకు వేలంపాటను అధికారులు ఖరారు చేశారు. దేవాదాయ శాఖ ఎలమంచిలి డివిజన్ ఇన్స్పెక్టర్ డి. ఉమాదేవి, పాండురంగ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే.దివ్య తేజ ఆధ్వర్యంలో జరిగిన వేలంపాటలో 9 మంది పాల్గొనగా ఎక్కువ మొత్తంలో పాడడంతో వి.సోమేశ్వరరావుకు వేలంపాటను ఖరారు చేశారు.

శ్రీ మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకున్న సతీష్ కుమార్

విశాలాంధ్ర -మునగపాక: మండలంలో గంగాదేవిపేట గ్రామంలో వెలిసియున్న శ్రీ మరిడిమాంబ అమ్మవారిని ఉత్తరాంధ్ర జనసేన పార్టీ ముఖ్య ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ గురువారం దర్శించుకొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆలయ కమిటీ సతీష్ కుమార్ ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం,పిఎసిఎస్ అధ్యక్షులు యల్లపు వెంకట భాస్కరరావు, ఆదారి శ్రీకాంత్, మొల్లేటి ఆనంద్, సూరిశెట్టి అప్పలనాయుడు, కాండ్రేగుల నాయుడు, కాండ్రేగుల జగదీష్, కాండ్రేగులు నాగేంద్ర, కారుకొండ కాశీ, దాడి అప్పలనాయుడు,ఎలక రవి తదితరులు పాల్గొన్నారు.

జెండర్ రిసోర్సె సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-నక్కపల్లి: మండలంలో గురు వారం నక్కపల్లి మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద జెండర్ రిసోర్స్ సెంటర్ ను ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు పాయకరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కోప్పిశెట్టి వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపిఎం హెడ్ రత్నప్రభ మాట్లాడుతూ ఈ సెంటర్లో ప్రధానంగా లైంగిక వేధింపులకు గురి చేసిన వారికి బాల్య వివాహాలు వరకట్నం వేధింపులు గృహ హింస అటువంటి వాటిపై కౌన్సిలింగ్ కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి పిఎసిఎస్ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ఏపీఎం శ్రీనివాస్ జెండర్ సబ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ దుర్గ మాంబా దస్తావేజులేఖర్ల సంక్షేమ సంఘం కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర -నబ్బవరం: మండలంలోని సబ్బవరం శ్రీ దుర్గ మాంబా దస్తావేజులేఖర్ల సంక్షేమ సంఘం కార్యవర్గ ఎన్నిక గురువారం ఏకగ్రీవంగా జరిగింది. శ్రీ దుర్గ మాంబా దస్తావేజులేఖర్ల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులుగా బిక్కవల్లి రామ్మూర్తి (రాంబాబు),అధ్యక్షులుగా వల్లభ జోస్యల సీతారామమూర్తి,ఉపాధ్యక్షులుగా జూరెడ్డి శ్రీరామమూర్తి,ప్రధాన కార్యదర్శిగా శేఖర మంత్రి శ్రీనివాసరావు పట్నాయక్,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దంతులూరి సురేష్ వర్మ,జాయింట్ సెక్రెటరీగా నరవ రామచంద్ర రావు, కోశాధికారిగా గొంప శేఖర్,లీగల్ అడ్వైజర్ గా బి సత్యనారాయణ, (రమేష్)ల గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గౌరీపట్నం శారదా నదిలో వృద్ధురాలు మృతదేహం ...

విశాలాంధ్ర-చోడవరం: చోడవరం మండలం గౌరీపట్నం శారద నదిలో గురువారం వృద్దురాలు మృతదేహం లభ్యమైందని స్థానికులు తెలిపారు. మృతురాలు చీడికాడ మండలం దండిసురవరం గ్రామంకు చెందిన బైన నారాయణమ్మ (70)గా గుర్తించిన పోలీసులు. కేసు నమోదు చేసి ధర్యప్తు చేశారు.

పోషణ, ఆరోగ్యంపై మహిళలకు అవగాహన

విశాలాంధ్ర-కె.కోటపాడు: మండలంలోని లంకవానిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం రాష్ట్రీయ 8వ పోషణ మహోత్సవం,స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.కోటపాడు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ లలితకుమారి, పీహెచ్సీ డాక్టర్ శైలజాసురేష్ కుమార్ పాల్గొన్నారు. డాక్టర్ శైలజా సురేష్ కుమార్ మాట్లాడుతూ ఊబకాయం వల్ల వచ్చే అనర్థాలను వివరించారు. వివిధ రకాలైన జబ్బులకు స్క్రీనింగ్ చేయించుకోవాలని అవగాహన కల్పించారు.సీడీపీఓ లలితకుమారి మాట్లాడుతూ పోషణ ఆహారం తీసుకోవాల్సిన అవసరం గురించి చెప్పారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన స్కీం వలన లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి సిబ్బంది, అంగన్వాడీ వర్కర్ పాల్గొన్నారు.

యస్ .రాయవరం లో స్వచ్ఛత హీ ర్యాలీ

విశాలాంధ్ర-యస్ .రాయవరం : మండల కేంద్రమైన యస్ .రాయవరం లో స్వచ్ఛత హీ ర్యాలీ నిర్వహించారు .ముఖ్య అతిథిగా ఎంపిడిఓ మీనా కుమారి మాట్లాడుతూ ...మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు . అనారోగ్య సమస్యలు రాకుండా ఆరోగ్యం ఉంటారని అన్నారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బంగారు సత్యనారాయణ ,పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు .

సతకంపట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

ఉత్సవ కమిటీ వెల్లడి

విశాలాంధ్ర-అనకాపల్లి: గవరపాలెం శతకంపట్టు వద్ద వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ దసరా ఉత్సవాలను గడిచిన 8 సంవత్సరాల కంటే భిన్నంగా అత్యంత భారీ స్థాయిలో చేయడానికి ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ భీమరశెట్టి వరహా నూకరాజు పేర్కొన్నారు. ఉత్సవ విశేషాలను తెలియజేయడానికి గురువారం బి శెట్టి అప్పారావు కళ్యాణ మండపంలో శ్రీ నూకాంబిక దేవస్థానం మాజీ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వహకుడు కాండ్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకుడు పివి రమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ భీమరశెట్టి వరహా నూకరాజు, ఆలయ కమిటీ సభ్యులు తమ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కనివిని ఎరుగని రీతిలో ప్రతి ఏడాది సరికొత్తగా అమ్మవారి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటకోత్సవాల కరపత్రాలను కూడా ఈ సందర్భంగా విడుదల చేశారు. కాగా ఇప్పటికే దసరా ఉత్సవాల సందర్భంగా శతకం పట్టు వద్ద శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. రంగు రంగుల విద్యుత్ రూపాలతో సరికొత్తగా ఆలయం కాంతులీనుతోంది. ఇంద్ర వైభవం ఇలకు దిగి వచ్చిందా అన్న చందంగా ఆలయం కనువిందు చేస్తోంది. ఈనెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు అమ్మవారి ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న దసరా నవరాత్రులను జయప్రదం చేయాలని కోరారు. అనకాపల్లి రాజకీయ రారాజుల ప్రోత్సాహంతో ఈ ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 22న శ్రీ నూకాంబిక మాలధారణ భక్తుల పర్యవేక్షణలో అమ్మవారి ఆలయం నుంచి రథయాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ 2 దసరా రోజున అమ్మవారి తిరుగు రథోత్సవ జాతరను అత్యంత ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ తిరుగు రథోత్సవం ఏ ఏ ప్రాంతాల మీదుగా వెళుతుందో వివరించారు.

ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక కార్యక్రమాలు..

అమ్మవారి దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని నిర్వాహకులు వెల్లడించారు. మునుపెన్నడూ చూడని స్పెషల్ లైటింగ్, కోబ్రా డాన్సులు, సేవా గరిడీలు, శక్తి వేషాలు, దింసా నృత్యాలు, పూణే బ్యాండ్, తప్పెటగుళ్ళు, చెక్కభజనలు, కోలాటాలు, జానపద నృత్యాలు, ఆర్కెస్ట్రాలు, మెగా డాన్స్ షోలు, బుర్రకథలు, డాన్స్ హంగామాలు, భరతనాట్యాలు, బాణా సంచా ప్రదర్శనలు, ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటకోత్సవాలు ఉత్సవాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని వెల్లడించారు. కాగా భక్తులు పెద్ద సంఖ్యలో నవరాత్రి 9 రోజులు అమ్మవారి ఆలయానికి విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని, అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల నూక అప్పారావు, కాండ్రేగుల రాజారావు, కర్రి సన్యాసినాయుడు, శతకం పట్టు శ్రీ గౌరీ పరమేశ్వరుల ఆలయ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, ఉపాధ్యక్షుడు కొణతాల వరప్రసాద్, నాటకోత్సవాల పర్యవేక్షకుడు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కే యం నాయుడు, మరిడిమాంబ ఆలయ కమిటీ చైర్మన్ కె .ఎం. నాయుడు, శ్రీ శివశక్తి ఫ్రెండ్స్ సంస్థ అధ్యక్షుడు పీలా రాముడు, మద్దాల శంకర్రావు, దాడి కృష్ణ, సూరిశెట్టి నరసింగరావు, కొణతాల ఉమ, మళ్ల జగ్గప్పారావ్, కాండ్రేగుల శ్రీరామ్,పొలిమేర శ్రీనివాసరావు, బుద్ధ సంతోష్, గండేపల్లి మురళి, పీలా శ్రీనివాసరావు, పెంటకోట జగదీష్, విల్లూరి మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ..

అన్నదాతకు చేయూతనివ్వండి

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మీసాల సుబ్బన్న

విశాలాంధ్ర-అనకాపల్లి: అన్నదాతకు చేయూతనిస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమమని ప్రస్తుత సమయంలో యూరియా కొరతతో అవస్థలు పడుతున్న రైతాంగాన్ని అన్నివిధాలుగా ఆదుకోవాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మీసాల సుబ్బన్న అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయం వద్ద రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో యూరియా కొరత రైతులను వేదిస్తోదన్నారు. అవసరానికి తగినట్లుగా రైతులకు యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. ఈ సమయం లో వరి పంటకు అవసరమైన యూరియా అందకపోతే ఆశించిన దిగుబడులు లేక రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకుని రైతులకు అవసరమైన యూరియా ను సరఫరా చేసే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్మెళ్ల గోవిందరావు తో కలసి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో గోవిందరావు మాట్లాడుతూ. ఆనాటి మంత్రి వర్గంలో లాల్బదూర్ శాస్త్రి సిద్ధాంతాలలోకిసాన్ కాంగ్రెస్ లో కొనసాగుతున్న ప్రభుత్వం అప్పట్లో 53 పంటలకు నిర్ణయించారు, నేటి కేంద్ర ప్రభుత్వం లో 23 పంటలకే కొనుగోలు చేస్తున్నారు, అదికూడా పూర్తిస్థాయిలో కొనసాగించుటలేదు, తక్షణం సోమనాథ కమిషన్ అమలు చేయాలి కేరళరాష్ట్ర ప్రభుత్వంలాగా రైతులకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ 50% నిధులు బోన స్ రూపంలో కొనుగోలు చేయాలని ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమం నకు జిల్లాలోని వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

మేజర్ పంచాయతీ సర్పంచ్ దేడ్డం ప్రసాద్ రావు

విశాలాంధ్ర-సబ్బవరం: అందరి సహకారంతోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమని సబ్బవరం మేజర్ పంచాయతీ సర్పంచ్ దేడ్డం ప్రసాద్ రావు అన్నారు. ముఖ్యంగా మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం బలంగా ఉంటుందని చెప్పా రు. మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బు కంటే ఆరోగ్యం విలువైనదని, కాపాడుకోవలసిన బాధ్యత ప్రతిఒక్కరిపైన ఉంద న్నారు. చాలా మంది వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేసి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వం వైద్య శాఖ ద్వారా కిశోర బాలికలకు ఆరోగ్య పరీక్షలు, క్షయ స్క్రీనింగ్, మానసిక వైద్య సేవలు, ఆయుష్ సేవలతో పాటు పలు వ్యాధులకి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలా గే అంగన్వాడీలు పౌష్టికాహారం ఆవశ్యకతను తెలి యజేశారు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మరియు అసంక్రమిత వ్యాధులు గురించి అవగాహన కలిగించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డి ఐ ఓ చంద్రశేఖర్ దేవ్ జనసేన నాయకులు మామిడి శంకర్రావు, డాక్టర్ ఎస్ ఎన్ ఆర్ చక్రవర్తి, డాక్టర్ ఆశ,డాక్టర్ విద్యాధరి,డాక్టర్ కుసుమకుమారి,సి హెచ్ ఓ స్వర్ణలత ఎం.పీ.హెచ్వో జేసుదాసు, అంగన్వాడి సూపర్వైజర్ అప్పల నరసమ్మ, వైద్య సిబ్బంది అంగన్వాడి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.